ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎన్నెన్నో జన్మల బంధం.. నీదీ నాదీ

చిత్రం: పూజ (1976)

పాడినవారు: బాలు, వాణీ జయరాం

సంగీతం: రాజన్-నాగేంద్ర

గీత రచయిత:

---

పల్లవి:

ఎన్నెన్నో జన్మల బంధం.. నీదీ నాదీ

ఎన్నటికీ మాయని మమత.. నాదీ నీదీ

ఒక్క క్షణం నిను వీడి నేనుండలేను

ఒక్క క్షణం నీ విరహం నే తాళలేను

ChimataMusic.com

ఎన్నెన్నో జన్మల బంధం.. నీదీ నాదీ

ఎన్నటికీ మాయని మమత.. నాదీ నీదీ

Patha Patala Parnasala

చరణం 1:

పున్నమి వెన్నెలలోనా పొంగును కడలి

నిన్నే చూసిన వేళా నిండును చెలిమి

ఓ హో హో హో.. నువ్వు కడలివైతే.. నే నదిగా మారి..

చిందులు వేసి వేసి నిన్ను చేరనా.. చేరనా.. చేరనా

ఎన్నెన్నో జన్మల బంధం.. నీదీ నాదీ

ఎన్నటికీ మాయని మమత.. నాదీ నీదీ

చరణం 2:

విరిసిన కుసుమము నీవై మురిపించేవు

తావిని నేనై నిన్ను పెనవేసేను

ఓ హో హో హో.. మేఘము నీవై.. నెమలిని నేనై
ఆశతో నిన్ను చూసి చూసి ఆడనా.. ఆడనా.. ఆడనా

ఎన్నెన్నో జన్మల బంధం..
నీదీ నాదీ
ఎన్నటికీ మాయని మమత..
నాదీ నీదీ

<u>చరణం 3:</u>

ఆ.. ఆ.. ఒ ఓ.. ఆ ఆ హా హా
కోటి జన్మలకైనా..
కోరేదొకటే
నాలో సగమై ఎపుడూ..
నేనుండాలి

ChimataMusic.com
Patha Patala Parnasala

ఓ హో హో హో.. నీవున్న వేళా.. ఆ స్వర్గమేలా
ఈ పొందు ఎల్లవేళలందు ఉండనీ.. ఉండనీ.. ఉండనీ

ఎన్నెన్నో జన్మల బంధం.. నీదీ నాదీ
ఎన్నటికీ..
ఎన్నటికీ మాయని మమత.. నాదీ నీదీ
ఒక్క క్షణం నిను వీడి నేనుండలేను
ఆ హా హ హా హా.. ఓ హో హూ హో హో